

## తలసేమియా చిన్నారులకు భరోసా

2

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం | 11 | ఆగస్టు | 2026 | పేజీలు: 08



# వర్షాలు కురవాలి పంటలు పండాలి

## ముగిసిన వరుణ యాగం



**హాలియా, అక్షిత ప్రతినిధి:** దేశ, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్ వద్ద కృష్ణానది ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం ప్రశాంతంగా ముగిసింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నలుమూలల నుండి వచ్చిన 108 మంది రుత్వికులు, అర్చకుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 4 గంటల 5 నిమిషాలకు రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా వరుణ యాగం ప్రారంభమైంది. ఈ వరుణ యోగం సోమవారం సాయంత్రం 3 గంటల 24 నిమిషాలకు పూర్ణాహుతితో ముగిసింది. ఋత్వికులు, అర్చకులు గోపూజతో యాగాన్ని ప్రారంభించి, యాగ ప్రదక్షిణము, పుణ్యా వచనం, అంకురార్పణం, ఋష్యశృంగ పూజ, తదితర పూజలతో వేదమంత్రాల మధ్య సాగిన వరుణయాగం వర్షాలు సమృద్ధిగా కురవాలని నిర్వహించడం జరిగింది. కృష్ణానది ఒడ్డున చతుర్విధ పారాయణంతో నిర్వహించిన ఈ యాగం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దంపతులు పూర్ణాహుతి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులకు పూర్ణకుంభంతో, యాగశాల వద్దకు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి దంపతులు వరుణ యాగంలో పాల్గొని పూర్ణాహుతి గావించి యాగాన్ని ముగించారు. అంతకు ముందు సాగర్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ..మిగతా 2లో

## బిజెపి పటిష్టతకు కృషి

### కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం





**కరీంనగర్, అక్షిత బ్యూరో:** బిజెపి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సాయిని మల్లేశం మొదటిసారిగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సాయిని మల్లేశంని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు జిల్లాలో పార్టీ బలోపేతానికి, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా బండి సంజయ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ డిప్యూటీ మేయర్ ..మిగతా 2లో

## సీఎం సభకు పక్కా ఏర్పాట్లు

### ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ, జగ్గారెడ్డి



**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సంగారెడ్డి పట్టణంలో చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీతో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సోమవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి సభ, ఇతర కార్యక్రమాలు నిర్వహించనున్న అంబేడ్కర్ స్టేడియం, తారా డిగ్రీ కళాశాల ప్రాంగణాలను వారు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పర్యటనకు హాజరయ్యే ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రముఖులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ..మిగతా 2లో

## తలసేమియా చిన్నారులకు భరోసా

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు, వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తలసేమియా బాధిత చిన్నారులకు రక్తం అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.

హనుమకొండలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత చిన్నారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి పొంగులేటి. ఈ సందర్భంగా తలసేమియా బాధిత చిన్నారులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి ప్రస్తావించారు.

హనుమకొండలో ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా ఇప్పటికే సుమారు 235 మంది దరఖాస్తు చేసుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 వేల మందికి పైగా ఈ సహాయం అందే అవకాశం ఉందని మంత్రి వెల్లడించారు. వికలాంగుల కోటాకు సంబంధించి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పటిష్టతకు కృషి



**మొదటి పేజీ తరువాయి...**

వై. సునీల్ రావు,కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్, గాజ రమ శివరాం, కర్రే పద్మ అనిల్, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, గుంజేటి శివ, గాధగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు పక్కా ఏర్పాట్లు



**మొదటి పేజీ తరువాయి...**

సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా భద్రతా ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడ్ల ఏర్పాటు, సభా వేదిక, విద్యుత్, తాగునీరు తదితర సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్అండ్బీ శాఖ అధికారులు, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వర్షాలు కురవాలి పంటలు పండాలి

**మొదటి పేజీ తరువాయి...**

బిసి సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, పలువురు. ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ లు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ వరుణ యాగంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,మరో విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు శంకర్ నాయక్, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు లు కే కేశవ రావు ,సుదర్శన్ రెడ్డి ,మాజీ మంత్రి జనా రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా



కలెక్టర్ బి.చంద్ర శేఖర్,ఎస్ పి శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,స్థానిక



సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,

నాగార్జున సాగర్ ఎం ఎల్ ఏ కుందూరు జయవీర్ రెడ్డి, ఆలేరు, భువనగిరి, తుంగతుర్తి, మిర్యాలగూడ, దేవరకొండ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి , బాలునాయక్, కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మిర్యాలగూడ ఆర్ డి ఓ రమణా రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, రైతు హక్కులపై దాడి

### కార్పొరేట్ల సేవలో తరిస్తున్న మోదీ ప్రభుత్వం

### కార్మిక,రైతుసంఘాల ఆధ్వర్యంలో జైల్ భరో



**కొత్తగూడెం అక్షిత న్యూస్:** కార్మిక ,రైతు వ్యవసాయ కార్మిక హక్కులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రమైనదాడి చేస్తుందని, కార్పొరేట్ల సేవలో తరిస్తూ ప్రజల హక్కుల్ని హరిస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ముత్యాల విశ్వనాథం అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి చంద్రారెడ్డి ఏఐకేఎంఎస్ నాయకులు సురేందర్ ఊక్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విశ్వం శెట్టి పూర్ణచంద్రరావు ఐ ఎన్ టి స జిల్లా కార్యదర్శి జలీల్ ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జాటోత్ కృష్ణ మాట్లాడారు. ఈ సందర్భంగాఈ జైలు భరో కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఏఐటిసి జిల్లా కార్యదర్శి నారాటి ప్రసాద్ ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి సీతారామయ్య టి యు సి ఐ నాయకులు గోపాల్రావు ఐఎన్టీయూసీ నాయకులు నాగభూషణం అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగించే వ్యవసాయ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలని పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని నాయకులు డిమాండ్ చేశారు కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలోఉన్న బొగ్గు బ్లాక్లులు అటవీ సంపద రైలు రోడ్లు ఇలా మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలను కొద్దిమంది కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారని ఇది దేశ ఆర్థిక వ్యవస్థకే తీవ్ర ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని బిబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు రైతుల పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని కార్మికులకు కనీస వేతనం 26000 అమలు చేయాలని నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడండి లేదంటే మోడీ ప్రభుత్వం గద్దె నుండి దిగిపోండి అంటూ ఆందోళనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు జీడీపీ పెంచుతామని చెప్పిన మోడీ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచారని ధరలను పెంచి ప్రజల జేబుకు చిల్లు పెట్టారని విమర్శించారు సంపద సృష్టికర్తలైన కార్మికులు రైతు వ్యవసాయ కార్మికుల హక్కులను నిరాకరిస్తున్న మోడీ ప్రభుత్వం నిరంకుశ వైఖరిపై క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తి తోటి భవిష్యత్తులోనూ మరిన్ని పోరాటాలను కొనసాగిస్తామని నేతలు హెచ్చరించారు కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్లో వందలాది మంది రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులు రహదారిపై బైఠాయించడంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది దీంతో పోలీసులు కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులను ప్రజలను అరెస్టు చేసి త్రీటౌన్ మరియు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ఎస్ కే యం నాయకులు అమర్లపూడి రాము అవును మధు సిఐటియు నాయకులు లిక్కి బాలరాజు భుఖ్య రమేష్ దొడ్డ రవి సత్య ఏ ఐ కె ఎస్ నాయకులు కొండబోయి వెంకటేశ్వర్లు కోబల్ కున్సోత్ ధర్మ వీర్ల రమేష్ తిరుపతిరావు వెంకట్రావు తులసి రామ్ఏఐటీయూసీ నాయకులు జమలయ్య ఎస్ కే యం నాయకులు బుర్ర వెంకన్న కల్తీ వెంకటేశ్వర్లు కుమార్ సంజీవ్ ప్రసాద్ ఆదిలక్ష్మి మంగమ్మ ఉమా జ్యోతి లక్ష్మి ఇందిరా పద్మ రజిత తదితరులు పాల్గొన్నారు

# యమదారిగా కటకమ్మగూడెం జంక్షన్..!

**అండర్‌పాస్, సర్వీస్ రోడ్డు కోసం ప్రజల ఆక్రందన ప్రతి రోజు ప్రాణాలతోచెలగాటం**

**గ్రామాలనుండి విద్యార్థులు ఆటోలలో హైవే దాటుతున్న భయంకర దృశ్యాలు**

**ప్రజాప్రతినిధులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్**



కోదాడ అక్షిత ప్రతినిధి: కోదాడ పట్టణ పరిధిలోని కటకమ్మగూడెం జంక్షన్ ప్రజలకు యమదారిగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారిని దాటాలంటే ప్రతి క్షణం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొన్నదని వారు వాపోతున్నారు. ఈ ప్రమాదకర పరిస్థితుల కారణంగా ఇప్పటికే అనేక ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు ప్రాణాలు కోల్పోగా, మరెందరో తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు చెబుతున్నారు.

కటకమ్మగూడెం జంక్షన్‌కు ఆనుకుని ఉన్న ఈశ్వరరావు వెంచర్ సమీపంలో అండర్‌పాస్ వరకు





సర్వీస్ రోడ్డు కల్పిస్తే హైవే దాటకుండా బాబు నగర్, కటకమ్మగూడెం, నరసింహపురం, కొత్త కొండాపురం, పాత కొండాపురం, చేన్నారి గూడెం, ఆచార్యగూడెం తదితర గ్రామాల ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించే అవకాశం ఉంటుందని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా గ్రామాల నుండి ఆటోలలో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, రైతులు, ఉద్యోగులు ప్రతి రోజు ఈ రహదారిని దాటే సమయంలో తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొంటున్నారు.

అత్యంత వేగంగా దూసుకెళ్తున్న కార్లు, లారీలు, ఇతర భారీ వాహనాల కారణంగా రోడ్డు దాటడం సాహసంగా మారిందని ప్రజలు అంటున్నారు. రాత్రి వేళల్లో తగినంత వెలుతురు లేకపోవడం, వాహనాల వేగం అధికంగా ఉండడం వల్ల ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చీకటి పడిన తర్వాత పరిస్థితి మరింత భయానకంగా మారుతోందని, రోడ్డు దాటే వరకు అటో... ఇటో... చూస్తూ ప్రాణభయంతో ముందుకు వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు.

ఈ సమస్యపై గతంలో పలుమార్లు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అండర్‌పాస్ నిర్మాణం కోసం పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య మాత్రం యథాతథంగానే ఉందని తెలిపారు.

ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యపై ప్రజాప్రతినిధులు, జాతీయ రహదారుల అధికారులు, సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి ఈశ్వరరావు వెంచర్ సమీపంలో అండర్‌పాస్ వరకు సుమారు 250 మీటర్ల సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేస్తే ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాణనష్టాలు జరగకముందే శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం కటకమ్మగూడెం జంక్షన్ వద్ద నెలకొన్న పరిస్థితులు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుండగా, అండర్‌పాస్ నిర్మాణమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

## సోమశిలలో పర్యాటకులకు బోటింగ్ సేవలను

# పునఃప్రారంభించిన జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ

**లైఫ్ జాకెట్లు తప్పనిసరి పర్యాటకులకు విజ్ఞప్తి**





కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి: కొల్లాపూర్ మండలం సోమశిల : జూరాల ప్రాజెక్ట్ గేట్లు క్లోజ్ చేయడంతో కృష్ణనదిలో నీటి లభ్యత పెరగడంతో సోమశిలలో బోటింగ్ సేవలను తిరిగి ప్రారంభించారు. వేసవిలో నీటి లభ్యత తక్కువగా ఉండటం వలన నిలిపివేయబడిన బోటింగ్ సేవలను నేడు నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ పర్యాటకుల కోసం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా కల్వరాల నరసింహ మాట్లాడుతూ సోమశిల క్షేత్రానికి పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారు. కృష్ణనదిలో నీటి మట్టం పెరగడంతో బోటింగ్ సేవలు మళ్ళీ అందుబాటులోకి వచ్చాయి అని తెలిపారు. పర్యాటకులందరూ తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించి మాత్రమే బోటింగ్ సేవలను వినియోగించుకోవాలి. భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టూరిస్ట్ పోలీస్ శివ శంకర్, టూరిజం బోటింగ్ యూనిట్ ఇంచార్జ్ ప్రేమ్ కుమార్, సింపుల్ వాటర్ స్పోర్ట్స్ యూనిట్ ఇంచార్జ్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నైపుణ్య శిక్షణతో... యువతకు ఉపాధి మార్గాలు

**ఇచ్చోడ సిఐ నరేష్ కుమార్**



ఇచ్చోడ అక్షిత న్యూస్: గ్రామీణ ప్రాంత యువతీ, యువకులు నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి పొంది సొంత కాళ్లపై నిలబ డాలని ఇచ్చోడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ నరేష్ కుమార్ అన్నారు. ప్రథమ్ ఎడ్యు కేషన్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో యువతకు అందిం చే ఉచిత వృత్తి విద్యా కోర్సుల కర పత్రాలను సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడా రు. గ్రామీణ ప్రాంత యువ తీ, యువకులకు ఉచితంగా సాంకేతిక శిక్షణ అందిస్తూ, వారిని ఉపాధి వైపు నడిపి స్తున్న ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సేవలు అభినం దనీయమన్నారు. చదువు పూర్తయి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ప్రథమ్ ఎడ్యు కేషన్ ఫౌండే షన్ ఆదిలా బాద్ జిల్లా కమ్యూనిటీ మొబైలైజర్ పసుల రమేష్ మాట్లాడారు. 18 నుండి 35 సంవత్స రాల మధ్య ఉన్న యువతీ యువకులు, 10 తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకున్న విద్యార్థులు దీనికి అర్హులు అన్నారు. శిక్షణ కాలంలో ఉండటానికి ఉచిత వసతితో పాటు మెటీరియల్, యూనిఫాం, షూస్, బ్యాగ్స్ లను ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పారు. కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన వారికి 100% ఉద్యోగ/ఉపాధి అవకాశాలు కల్పిస్తా మని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలా బాద్ జిల్లా కమ్యూనిటీ మొబైలైజర్ సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక భరోసా నిచ్చి అండగా నిలిచిన పాపి శెట్టి రామన్న



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: ఆమనగల్ మండలం సింగంపల్లి గ్రామానికి చెందిన.. వరికుప్పల వెంక టేష్ మృతి చెందారు ఈ విషయాన్ని గణేష్ ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు పాపి శెట్టి రామన్న సింగంపల్లి గ్రామంలోని వారి నివాసానికి చేరుకొని వెంకటేష్ పార్థిహ దేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను అధైర్య పడొద్దు అండగా ఉంటా ఆర్థిక భరోసాను కల్పిస్తూ తన వంతు ఆర్థిక సహాయం మృతుడి బార్య నీలమ్మకు అందజేశి తన యొక్క సేవ భావాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో రామన్న తో పాటు రామన్న మిత్ర మండలి సభ్యులు భాస్కర్ గణేష్ రాజు రాఘవేందర్ కృష్ణ రాజు చిన్న తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి: ఆషాఢ మాసం చివరి ఆదివారం బోనాల పండుగ పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర్ డివిజన్ హనుమాన్ నగర్ లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ జరిగింది.మందుల శివకుమార్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నల్ల శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీశ్వర్ గౌడ్ నల్ల పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ నగర్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ శాలువతో సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుల శివకుమార్,హనుమాన్ నగర్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మాజీ అధ్యక్షులు విఠల్,ఏక్నాథ్ దున్నే, పరమేష్ గౌడ్,ట్రైల్ శ్రీనివాస్,సోపాన్ రావు,వెంకటేష్,విష్ణు,అరుణ్ చంద్రశేఖర్,వీరేష్ లోహిత్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయ యూత్ కమిటీ అధ్యక్షుడిగా చేవగోని వెంకటేష్ గౌడ్



చౌటుప్పల్/ అక్షిత న్యూస్: చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 13వ వార్డు రామ్ నగర్ కాలనీలో యూత్ కమిటీ సభ్యులు సమావేశమై నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అభ్యుదయ యూత్ కమిటీ నూతన అధ్యక్షులుగా చెవ్వగోని వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తూర్పునూరు లింగస్వామి గౌడ్, ఉపాధ్యక్షులుగా మార్గం నరసింహ యాదవ్ లను ఎన్నుకొన్నారు.అలాగే గౌరవ సలహాదారులుగా చెరుకు అశోక్ గౌడ్,వర్కాల కుమార్ గౌడ్, తూర్పునూరి మహేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా తూర్పునూరి బాబు గౌడ్, బొల్లోజు విశ్వరూప చారి, బాలగోని నరసింహ, తూర్పునూరు నరసింహ తూర్పునూరు రవి,ఉప్పాగుల శ్రీశైలం, కళ్లెం నాగరాజ్, చెవ్వగోని మహేష్, చెరుకు లింగస్వామి,సంద గళ్ళ నాగరాజు,తూర్పునూరు సాయి, నవీన్ చారి,చెరుకు రాము, చెవ్వగోని రమేష్, చెరుకు సాయి, తరుపునూరి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అక్షిత AKSHITHA NATIONAL DAILY www.aakshitha.com People's voice
మంగళవారం | 11| ఆగస్టు| 2026

## కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా హర్ ఘర్ తిరంగా అభియాన్

**స్వగృహంపై జాతీయ జెండా ఎగరవేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** జిల్లావ్యాప్తంగా సోమవారం 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ ప్రోగ్రాం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా సోమవారం బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తన స్వగృహంపై కుటుంబ సభ్యుల తో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూమన జాతీయ పతాకం దేశానికి , మనందరికీ గర్వకారణమని, దేశభక్తిని కలిగే విధంగా నిరంతర ప్రేరణ శక్తిని ఇస్తుందని తెలిపారు. 2022 నుండి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' (ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి, 'వికసిత భారత్' నిర్మాణానికి మద్దతుగా నిలిచి, మనందరి ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భువనగిరి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా ఎనబోయిన జహంగీర్, ప్రధాన కార్యదర్శిగా నీల శ్రీనివాస్



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్:** భువనగిరి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా ఎనబోయిన జహంగీర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా నీల శ్రీనివాస్ ముదిరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక పెద్దమ్మ తల్లి దేవాలయంలో జరిగిన సమావేశంలో ముదిరాజ్ కుల పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతకు అన్ని విధాలుగా న్యాయం చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి నీల శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

**22న శనివారం పెద్దమ్మ తల్లికి బోనాలు, 23న ఇతర దేవతలకు బోనాలు..**



ఈనెల 22న భువనగిరి పట్టణంలో అన్ని వార్డుల ముదిరాజ్ బంధువులు పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించనున్నట్లు నిర్ణయించారు. 23న వార్డులలోని ఇతర దేవతలకు బోనాలు సమర్పించినట్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నరసింహ, నాయకులు కుక్కదువ్వ సోమయ్య, సాదు విజయ్ కుమార్, కొలుపుల వివేకానంద, జంగిటి రవి, పిట్టల బాలరాజు, గుర్రాల శ్రీనివాస్, ఉడుత భాస్కర్, తుమ్మల నాగేష్, గుర్రాల శివ నాగేందర్, కనక బాలరాజు, కొలుపుల నాగరాజు, తుపాకుల సురేష్, చాగంటి సురేష్, శంకర్, జహంగీర్, పిట్టల రాములు, మాటూరి అశోక్, మల్యాల వేణుమాధవ్, సాదు వేణు, వెంకటేష్, రమేష్, చింతకాయల హరీష్, జహంగీర్, ఇండ్ల కృష్ణ పాల్గొన్నారు.

# రాయగిరిలో రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ...

**రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాలి**

**గొర్రెల మేకల పెంపకార్ల సంఘం జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ**




**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్:** రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ వెంటనే ప్రారంభించాలని, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం 4 వ రాష్ట్ర మహాసభ ఆగస్టు 22, 23, 24 తేదీలలో చెంగిచెర్లలో జయప్రదం చేయాలని కోరుతూ రాయగిరి గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంకుందర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల నరసింహ మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపొందారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా నిర్వహించే 4 వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చెంగచెర్ల లో నిర్వహిస్తున్నామని ఈ మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా గొర్ల మేకల పెంపకం దారులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. 1995 సంవత్సరంలో సంఘం ఏర్పడిందని, వాటి నుంచి నేటి వరకు అనేక పోరాటాలు చేసిందని, ముఖ్యంగా తుమ్మ చెట్లపై గొర్ల కాపరులకు హక్కు కల్పించే 1016 జీవో, మేతకు ప్రభుత్వ భూములు కేటాయించాలని 559 జీవో సాధించినట్లు తెలిపారు. గొర్రెలకు ఉచితంగా నట్టల నివారణ మందులు, అమ్మ తల్లి, చిటిక రోగం, పుర్రు రోగం, మూతి వాపు రోగాలకు మందులు పంపిణీ చేయడంలో జి ఎం పి ఎస్ కృషి చేసిందన్నారు. డాక్టర్లు గొర్రెల మందల వద్దకు వచ్చి వైద్యం చేయడంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో గొర్రెలకు ఇన్సూరెన్స్, ఎన్సిడిసి రుణాల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేయగా, సబ్సిడీ గొర్రెల్ల పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. సగం మందికి ఇచ్చి, సగం మందికి ఇవ్వలేదన్నారు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాయగిరి గ్రామానికి సంబంధించి ఫారెస్ట్ భూములను గొర్లు మేపుకోవడానికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములలో ప్రభుత్వం ఉచితంగా షెడ్లు నిర్మించి ఇవ్వాలని, దొంగతనాలను అరికట్టేందుకు పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపందారుల సంఘం మండల కార్యదర్శి పాక జహంగీర్, సొసైటీ అధ్యక్షులు మన్నెబోయిన రాజలింగం, గొర్రెల మేకల పెంపకం దారులు కొత్త శ్రీశైలం, మన్నె బోయిన చిన్న మల్లయ్య, కొ త్త మల్లేష్, మల్లెబోయిన బాలరాజు, ముద్దం కొమరయ్య, కొత్త మల్లేష్, కొత్త నరసింహ, మచ్చ జహంగీర్, మల్లెబోయిన ఐలయ్య, గుండెబోయిన శ్రీశైలం, ముద్దం శంకరమ్మ, కొత్త మన్నేమ్మ గొర్ల కాపరులు పాల్గొన్నారు.

## యూపీఐ చెల్లింపులపై ట్యాక్స్ అంటూ ప్రచారం.. వాస్తవం ఇదే...!

**సాధారణ వినియోగదారులపై ఎలాంటి పన్ను లేదు...!**

**ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్**



**ఆర్మూర్,అక్షిత ప్రతినిధి:** యూపీఐ చెల్లింపులపై ఇక నుంచి ట్యాక్స్ విధిస్తున్నారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ తెలిపారు. యూపీఐ లావాదేవీలపై సాధారణ వినియోగదారులు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇటీవల "యూపీఐ ద్వారా డబ్బులు పంపినా ట్యాక్స్ కట్టాలి" అంటూ వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో వార్తలు వైరల్ అవుతున్న నేపథ్యంలో ఈ విషయాలను వెల్లడించారు.

**మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్)**

మార్చంట్ డిస్కౌంట్ కి సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయడానికి ప్రభుత్వం చట్టపరమైన అవకాశం కల్పించిందని, అయితే దీన్ని యూపీఐ వినియోగదారులపై విధించే ట్యాక్స్‌గా భావించకూడదని రాజశేఖర్ వివరించారు.

**ఎండీఆర్ అనేది**

ప్రధానంగా వ్యాపారుల చెల్లింపులకు సంబంధించిన ప్రాసెసింగ్ ఫీజు అని, ఇది ఆదాయపు పన్ను లేదా జీఎస్టీ లాంటి పన్ను కాదని తెలిపారు. ప్రస్తుతం సాధారణ వ్యక్తి నుంచి వ్యక్తికి చేసే యూపీఐ బదిలీలపై ఎలాంటి ఛార్జీలు లేవన్నారు.

చిన్న దుకాణాల్లో క్యూఆర్ కోడ్ ద్వారా చేసే సాధారణ యూపీఐ చెల్లింపులపై కూడా ప్రస్తుతం కొత్తగా ఎలాంటి ట్యాక్స్ లేదా ఛార్జీ విధించలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కొన్ని వ్యాపార లావాదేవీలకు సంబంధించిన ఫీజులపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ, "ప్రతి యూపీఐ లావాదేవీపై ట్యాక్స్" అంటూ జరుగుతున్న ప్రచారం తప్పుదారి పట్టించేదని పేర్కొన్నారు.

అందువల్ల ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకుండా, అధికారిక సమాచారం ఆధారంగా విషయాలను తెలుసుకోవాలని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ సూచించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వలిగొండ/అక్షిత న్యూస్:** వలిగొండ పట్టణ కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గౌరవ మాజీ ఎమ్మెల్యే సుజల దాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం భువనగిరి నియోజకవర్గం ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం అభివృద్ధి కోసం పనిచేసిన పైళ్ళ శేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మరియు పండ్ల పంపిణీ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వలిగొండ జడ్పిటిసి చైర్మన్ మొగుళ్ళ శ్రీనివాస్ సింగిల్ విండో మాజీ చైర్మన్ సూరకంటి వెంకటరెడ్డి శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి వలిగొండ మాజీ ఎంపిటిసి పల్సశీ రమేష్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అఫ్రోజ్ కొమురెల్లి సంజీవరెడ్డి మోటే నరసింహ సర్పంచ్ భుడిగే లింగస్వామి మాజీ సర్పంచ్ గంగారం రమేష్ ఆకుల ఎంకన్న బొడ్డుపల్లి కృష్ణ ఐటి పాముల సత్యనారాయణ నాయకులు కొండూరు వెంకటేశం బొల్లు కృష్ణ సోమనబోయిన సతీషు సోమనబోయిన రమేష్ బాలేశ్వర్ బలుగూరి నరేష్ రెడ్డి పోలేపాక సత్యనారాయణ, పల్సశీ రాజు ఎడవెల్లి శాంత్ కుమార్ ప్రభాకర్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు కూచిమల్ల సుధాకర్, కాసుల పెద్దలు కాశమల్ల శేఖర్ నానమాల ఉప్పలయ్య చెవ్వ వెంకటేశం బూడిద పాపయ్య,కూచిమల్ల నాగేష్, నాగేందర్,పాపయ్య కుమార్ రమేష్ బత్తుల ఆంజనేయులు గుండు శేఖర్ బూడిద రాజు మండల నాయకులు సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



### కార్పొరేట్లకు వత్తాసు పలుకుతున్న నరేంద్ర మోడీ విధానాలను నిరసిస్తూ

# జయప్రదమైన రైతు, కార్మిక సంఘాల జైల్ బరో కార్యక్రమం



### వేలాదిగా తరలివచ్చిన కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు

**వనపర్తి అక్షిత ప్రతినిధి:** వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సెంటర్ లోఏఐటీ యూసీ, సీఐటీయూ, టియుసిఐ, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గంట పాటు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. పోలీసులకు కార్మిక సంఘాల నాయకులు మధ్య తోపులాట జరిగింది అనంతరం కార్మిక సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేసి టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్మిక సంఘాల నాయకులను విడుదల చేయాలని కార్మికులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్కు చేరుకొని నినాదాలు చేశారు, పోలీసులు సొంత పూచీకత్ పై కార్మిక సంఘాల నేతలను విడుదల చేశారు, ఈ రాస్తారోకోను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ,సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమేష్, మండ్ల రాజు, టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్మయ్య, అరుణ్ కుమార్, ఏఐకేస్ జిల్లా కార్యదర్శి రాబట్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేష్ ఆచారి జిల్లా ఉపాధ్యక్షులు జి ఎస్ గోపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అజయ్, మేకల ఆంజనేయులు తెలంగాణ ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజన్న, వెంకటయ్య మాట్లాడుతూ కార్పొరేట్ల ఆక్రమణకు, న్యాయమైన వేతనాలను తిరస్కరించడానికి వ్యతిరేకంగా కార్మికులు, రైతుల ఐక్యతను చాటడమ. అన్ని పంటలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసేందుకు హామీ కల్పించడంతో పాటూ, సిటు ప్లస్ 50 శాతం ఫార్ములాతో లెక్కించిన మేరకు పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పి)ను ఇచ్చేందుకు చట్టబద్ధమైన హామీ కల్పించాలన్న డిమాండ్

దీనికి తోడు, నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాన్ని పెంచాలని, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను పూర్తిగా తిరస్కరించాలని, ప్రతిపాదిత విత్తన బిల్లు, 2025ను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ ప్రైవేటీకరణ, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలిపివేసి నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ నెలకు రూ.31 వేలు చొప్పున కనీస వేతనం చెల్లించాలి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ)ని పునరుద్ధరించి, 200 రోజుల పని దినాలు, రోజుకు రూ.700 దినసరి వేతనం అమలు చెయాలనీ డిమాండ్ చేశారు. సార్వత్రిక సామాజిక భద్రత ఫించను నెలకు రూ.10 వేలు చొప్పున అందజేయాలి.ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ప్రతిపాదించిన సి2 ప్లస్ 50 శాతం ఫార్ములాతో అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. దేశ వ్యవసాయ రంగాన్ని ప్రమాదంలోకి నెట్టేసేలా అమెరికాతో చేసుకున్న అన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని కోరారు. వ్యవసాయ, ఆహార శుద్ధి, ఆహార ఎగుమతులు, అలాగే వ్యూహాత్మక ఎంఎస్ఎంఇ రంగాల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ)లను అనుమతించరాదు.భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఎ)ని రక్షించి మరింత బలోపేతం చేయాలి.ఎఫ్‌సిఐ గోదాముల స్థానంలో అదానీ – లీప్ ఇండియా గుత్తాధిపత్యానికి తెర దించాల విద్యుత్ ప్రయివేటీకరణ బిల్లు 2025, విత్తన బిల్లు 2025, ఎన్ఎఫ్ఎస్ఎ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సహకార సంస్థల్లో కార్పొరేట్ సంస్థల ఆక్రమణలను ఆపేయాలి. అన్నదాతల నేతృత్వంలో ప్రజాస్వామిక సహకార సంస్థలను బలోపేతం చేయాలి. సమగ్రమైన రుణ మాఫీ పథకాన్ని ప్రకటించి అప్పుల ఊబిలో నుంచి గ్రామీణ ప్రజలను గట్టెక్కించాలి. ఆత్మహత్యకు పాల్పడిన రైతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం అందజేయాలని కోరారు.

బలవంతపు భూసేకరణను, కార్పొరేట్ భూసమీకరణను ఎటువంటి పరిస్థితుల్లోనూ చేపట్టకూడదు.భూ సేకరణ చట్టం 2013, అటవీ హక్కుల చట్టం 2006, పీసా 1996 చట్టాల ప్రకారం భూ హక్కులను పరిరక్షించాలి. ఎరువులు, ఇంధనం, వంటగ్యాసు, పెట్రోలు, డీజిల్ ధరలను నియంత్రించాలి. సబ్సిడీలను పునరుద్ధరించాలి. రైతులందరికీ ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా పంటల బీమా, పశువుల బీమా కల్పించాలి వాటర్‌షెడ్లను అభివృద్ధి చేసి ప్రతి పొలానికి నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. వరదలు, కరువు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో పారదర్శకమైన సహాయాన్ని అందజేయాలి. ఇందుకోసం తగిన నిధులు కేటాయించాలి.విద్య కోసం స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో 6 శాతం నిధులు కేటాయించాలి.కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో 6 శాతం, అలాగే జిడిపిలో 3 శాతం నిధులను పరిశోధన, అభివృద్ధి రంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి లీల, లక్ష్మి, డి హెచ్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, ఎంపీ ఆర్డీ నాయకులు మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ నాయకులు చిన్న కురుమన్న, శ్రీను, నరసింహ, నరేందర్,గాంధీ, పెద్ద మొగులయ్య,రిక్షా రాములు, టి యు సి ఐ నాయకులు గణేష్, పెంటయ్య దేవమ్మ, సి.రాజు, సిఐటియు నాయకులు బొబ్బిలి నిక్సన్, సూర్యవంశం రాము, బుచ్చమ్మ,ఎస్ రాజు,సునీత, శారద, కవిత తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్‌లో సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన యలమంచి ఉదయ్ కిరణ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** మియాపూర్ డివిజన్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని మియాపూర్ కాంగ్రెస్ యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన, బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ వో లు) చేపడుతున్న ఓటర్ల నమోదు, వివరాల ధృవీకరణ, సవరణ తదితర ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించి సర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు, బి ఎల్ ఏ లు, పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా పాల్గొని, తమ ఓటు



హక్కును పరిరక్షించుకోవాలి. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటర్ల జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకూడదు అలాగే సర్ నమోదు ధృవీకరణకు ఆగస్టు 10, 2026 నేటే చివరి తేదీ అని గుర్తుచేస్తూ, ప్రతి అర్హ ఓటరు ఎలాంటి ఆలస్యం చేయకుండా ఈరోజులోపు ఎన్యుమరేషన్ ఫారమ్‌ను తప్పనిసరిగా సమర్పించి, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శరత్, రాధాకృష్ణ, వంశీ, ప్రవీణ్, రత్నాచారి, నాగసాయి, సాయి నిఖిల్, రామ్, భువనేశ్వర్, బి ఎల్ వో లు, బి ఎల్ ఏ లు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

### తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం బోనాల పండుగ



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:** బోనాల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శేర్లింగంపల్లి నియోజకవర్గం వెంకటేశ్వర్ నగర్ డివిజన్ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు విచ్చేసి నల్ల పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారబోయిన రవికుమార్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ,రోజా దేవి రంగారావు,గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు,నాయినేని చంద్రకాంత్ రావు,జగద్గిరిగుట్ట సీఐ సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల పండుగ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతికా అని యువత మన సంస్కృతి సంప్రదాయాలను పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్,మాజీ అధ్యక్షులు విఠల్,బాలు యాదవ్,ఏక్నాథ్,శివకుమార్, టైల్స్ శ్రీనివాస్,పరమేష్ గౌడ్,ఎర్రన్న, వెంకటయ్య,వెంకటేష్,శంకర్ సింగ్, కాసిం, వీరేష్, సోపన్ రావు, బస్సు రాము,జి.రాములు,రాంరెడ్డి, మల్లికార్జున్, సతీష్, శ్రీకాంత్ యాదవ్,లోహిత్,కామయ్య, పాల్గొనరావు, కాలనీ వాసులు, మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్‌బాబుపై నాయకుల అభిమానం చాటిచెప్పిన వేడుకలు...

### ఎమ్మెల్యే రామారావు పటేల్ సమక్షంలో ఘనంగా జన్మదిన సంబరాలు...





**లోకేశ్వరం, ఆగస్టు 10 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం బైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్‌బాబు జన్మదిన వేడుకలను లోకేశ్వరం మండల బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.బైంసాలోని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ నివాసంలో ఆయన సమక్షంలో కేక్ కట్ చేసి రాజేష్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ.. జన్మదినం సందర్భంగా రాజేష్‌బాబు శ్రీశైలం దైవదర్శనానికి వెళ్లినప్పటికీ, ఆయనపై ఉన్న అభిమానంతో నాయకులు,కార్యకర్తలు కలిసి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాజేష్‌బాబుపై తమకున్న ప్రేమాభిమానాలను నాయకులు చాటిచెప్పారని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమ నాయకుడిగా,ప్రభుత్వ అధికారిగా, రాజకీయ నాయకుడిగా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రాజేష్‌బాబు వివిధ హోదాల్లో ప్రజాసేవ అందించారని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

అంతకుముందు లోకేశ్వరం మాజీ సర్పంచ్ శ్రీధర్, బీజేపీ సీనియర్ నాయకుడు సొలంకి భీంరావు, అసెంబ్లీ కో–కన్వీనర్ సుమన్ మాట్లాడుతూ రాజేష్‌బాబు ప్రజాసేవలను కొనియాడారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయన్న,మాజీ ఆత్మ చైర్మన్ రవీందర్‌రావు,నాయకులు జయసాగర్‌రావు, మురళి, ధర్మోరా సర్పంచ్ సంజీవ్‌రెడ్డి,సాయందర్, అజోబా పటేల్.తదితరులు పాల్గొన్నారు...

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం సరికాదు

## బిఆర్ఎస్వి నాయకులు వాడపల్లి నవీన్



**నార్కట్‌పల్లి, అక్షిత న్యూస్:** నల్గొండ జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ బిఆర్ఎస్వి విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ ను నార్కట్‌పల్లి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వాడపల్లి నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణచివేయడం సరికాదని పేర్కొన్నారు.

# నేలకొండపల్లిలో పలు కుటుంబాలను పరామర్శించిన గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం /అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మంద్రాజుపల్లి గ్రామంలో ఇటీవల అస్వస్థతకు గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరామర్శించారు.

అనంతరం నేలకొండపల్లి లో మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి గుడిబోయిన సైదులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మోర మల్లయ్య సతీమణి మోర పద్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు పార్టీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన ఏజేఆర్ ఫౌండేషన్



**వలిగొండ /అక్షిత న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన వనగంటి స్వామి చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న ఏ జే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఐదువేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ జే ఆర్ టీం సభ్యులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేసి కనీస వేతనాలు

# ఉద్యోగ భద్రత కల్పించాలి

### రైతులకు అన్ని పంటలకూ కనీస మద్దతు ధరకు చట్టబద్ధత హామీ ఇవ్వాలి

### సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు

### కేంద్రం మెడలు వంచేలా హోరెత్తిన వామపక్షాల జైల్‌భరో



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** కార్మికుల హక్కులను కాలరాస్తూ రైతాంగం మెడకు ఉరితాళ్లు బిగిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై నేలకొండపల్లి సమర శంఖారావం పూరించింది. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో వామపక్షాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన జైల్‌భరో కార్యక్రమం మండల కేంద్రాన్ని తీవ్ర ఉద్రిక్తతల నడుమ హోరెత్తించింది. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ సామాన్యుల పొట్టగొడుతున్న కేంద్ర వైఖరిపై కార్మికులు రైతులు మహిళలు యువత పెద్దఎత్తున తరలివచ్చి కదం తొక్కారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు కేంద్ర పాలకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పోరాటాల రక్తతర్పణంతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే చెత్తబుట్టలో వేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత ఇవ్వకుండా కార్పొరేట్ల సేవలకే ప్రాధాన్యమిస్తే సహించేది లేదని హెచ్చరించారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు శక్తులకు తెగనమ్మే విధానాలకు స్వస్తి పలకాలన్నారు.

దేశానికి వెన్నెముకైన రైతన్నలను కేంద్రం నట్టేట ముంచుతోందని ధ్వజమెత్తారు. పండించిన ప్రతి పంటకూ కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ ఇవ్వకపోతే దేశవ్యాప్తంగా నిరసన జ్వాలలు మిన్నంటుతాయన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేసే ప్రతిపాదిత చట్టాన్ని రద్దు చేయాలని స్పష్టం చేశారు. ఈ రణభేరి ఇక్కడితో ఆగదని ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే వరకు వామపక్షాలు ప్రజాసంఘాల ఐక్య పోరాటాలు కొనసాగుతాయని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గూడవర్తి నాగేశ్వరరావు సిపిఎం మండల కార్యదర్శి కెవి రెడ్డి సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ సిపిఐ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి పగడికత్తుల రాందాస్ ప్రజాసంఘాల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు రచ్చా నరసింహారావు యడ్ల తిరుపతి రావు సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు బాలిన కృష్ణంరాజు ఆలేటి ఉమామహేష్ కుంచం బిక్షం భద్రజీ వేంకటేశ్వరరావు బాలెబోయిన వేంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ బస్టాండ్ దుస్థితి: తక్షణమే పనులు చేపట్టకపోతే

# అధికారుల ముట్టడి ఖాయం

### రైళ్ల హాల్టింగ్‌లు రద్దు... దశాబ్దాల నిర్లక్ష్యంతో బురదమయంగా మారిన ప్రయాణ ప్రాంగణం

### నెక్కొండ బస్టాండ్ దుస్థితిపై పట్టణ ప్రజల తీవ్ర ఆగ్రహం

### అధికారుల నిర్లక్ష్య వైఖరిపై త్వరలో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు





**నర్సంపేట అక్షిత ప్రతినిధి :** మండల కేంద్రమైన నెక్కొండ బస్టాండ్ దుస్థితి చూస్తుంటే ప్రభుత్వ శాఖల పనితీరు ప్రశ్నార్థకంగా మారుతోంది. అసలు ఈ బస్టాండ్ నిర్మించినప్పటి నుంచి ఇప్పటివరకు సరైన రోడ్డు సౌకర్యానికి నోచుకోలేదు. కాలక్రమేణా దశాబ్దాలు గడిచిపోతున్నా పరిస్థితిలో మార్పు రాలేదు, కేవలం బురద రోడ్డుతోనే ఈ ప్రయాణ ప్రాంగణం కాలం వెళ్లదీస్తోంది. పట్టించుకునే నాథుడు లేక ఇది పూర్తిగా అసాధ్యమైన రీతిలో అధ్వానంగా తయారైంది. వానాకాలం వస్తే బస్టాండ్ ప్రాంగణమంతా పెద్ద పెద్ద గుంతలతో నిండిపోయి పూర్తిగా బురదమయంగా మారుతోంది. అసలు బస్సులు బస్టాండ్‌కే రాకుండా పోతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యాభై బస్సులు సులభంగా ఆగేంత విశాలమైన స్థలం ఉన్నా, అధికారుల వాగ్దానాలు తప్ప ఆచరణలో ఇంచు కూడా అభివృద్ధి జరగలేదు. కేవలం పరిశీలనలు చేయడం, కొలతలు తీసుకోవడం, ఫోటోలు దిగి వెళ్లడం మినహా ఎంతో కాలంగా ఇక్కడ ఒక్క పని కూడా జరగలేదంటే వ్యవస్థ ఎంత నిర్లక్ష్యంగా ఉందో ఇట్టే అర్థమవుతోంది.

బస్టాండ్ రోడ్లు అధ్వానంగా తయారై బస్సులు లోపలికి రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ బస్సులు వచ్చినా అంబేద్కర్ విగ్రహం చుట్టూ తిరిగి, బస్టాండ్ లోపలికి రాకుండానే వెనుదిరిగి వెళ్లిపోతుండటంతో ప్రయాణికులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. "నెక్కొండకి వెళ్తే సరైన రవాణా సౌకర్యం ఉండదు" అనే భావన ప్రయాణికులలో బలంగా పాతుకుపోవడంతో, పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల లెక్చరర్లు, వైద్యులు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు నిత్య ప్రయాణికులు ప్రతిరోజూ వేల రూపాయలు ఖర్చు పెట్టి ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. మరోవైపు, ప్రయాణికుల రాకపోకలు పూర్తిగా అంతరాయం ఏర్పడటం వల్ల నెక్కొండలోని వర్తక సంఘాల వారు, లక్షలాది రూపాయలు అప్పులు చేసి షాపులు పెట్టుకున్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. గిరాకీలు లేక జీవనోపాధి కోల్పోయే దయనీయ పరిస్థితి ఏర్పడి, వారు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. అంతేకాకుండా, నెక్కొండలో పెద్ద రైల్వే స్టేషన్ ఉన్నప్పటికీ, బస్టాండ్ ద్వారా సరైన బస్సు కనెక్షన్ లేక ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంతో... ప్రయాణికులు లేరన్న కారణంతో రైల్వే అధికారులు నెక్కొండలో పలు రైళ్ల హాల్టింగ్‌లను సైతం రద్దు చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. షాపింగ్ కాంప్లెక్స్ అద్దెలు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ అధికారులకు ప్రయాణికుల కష్టాలను, వ్యాపారస్తుల గోసను తీర్చడంపై లేదా? ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, రవాణా శాఖ అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి, ఎలాంటి తాత్సారం చేయకుండా వెంటనే బస్టాండ్ అభివృద్ధి పనులు ప్రారంభించాలని నెక్కొండ పట్టణ ప్రజలు బలంగా కోరుకుంటున్నారు. ఏ క్షణంలోనైనా ప్రజా ఆగ్రహం కట్టలు తెంచుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు, రాస్తారోకోలు జరిగే పరిస్థితి రాకముందే యంత్రాంగం అప్రమత్తమై రంగంలోకి దిగాలి. బస్టాండ్‌లో వెంటనే శాశ్వత పర్మినెంట్ రోడ్లు వేసి, గుంతల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనియెడల నెక్కొండ పట్టణ ప్రజల తరపున తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# జైల్ భరో





## రంగారెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు

## స్వదేశీ సంపదను కార్పొరేట్లకు దారాదత్తం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ విధానాలను వ్యతిరేకించి సంపాదన కాపాడుకోవాలని మాజీ ఎమ్మెల్యే, ఏఐకేఎస్ జాతియ ఉపాధ్యక్షుడ జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సోమవారం జైల్ భరో కార్యక్రమంలో సందర్భంగా స్థానిక ఆర్టిసి బస్టాండ్ ముందు సిఐటియు, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమము 2 గంటల పాటు జరిగింది. ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో పోలీసులు ఆందోళన చేస్తున్న రంగారెడ్డి, ఆయా సంఘాల నాయకులను బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందన్నారు. నాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కొరకు సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పెట్టుబడిదారులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణలను అమలు చేస్తూ ఉందని అందులో భాగంగానే లేబర్ కోడ్ల అమలుకు ఫైనల్ రూల్స్ ను నోటిఫై చేసిందన్నారు. సులభతర వ్యాపారం పేరుతో పెట్టుబడిదారుల గరిష్ట లాభాల కోసం కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని



12 గంటలకు పెంచుకునేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందన్నారు. అంతేకాక కార్మికుల ప్రాథమిక హక్కు సమ్మెను కాలరాస్తూ దానిపై ఆంక్షలు విధించడమే కాక కార్మిక సంఘాల గుర్తింపు రిజిస్ట్రేషన్ కష్టతరం చేసిందన్నారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మొదలైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.మల్లేష్, నాయకులు ఎం.రవినాయక్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమేష్, చేనేత కార్మిక సంఘం నాయకులు భావండ్ల పాండు ఐద్వా నాయకులు పి.గోవర్ధన, అరుణ, సైదమ్మ అనసూర్య, సిపిఐ రైతు సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎంసిపిఐయు నాయకులు వస్కుల మట్టయ్య, టాప్రా నాయకులు జగదీష్ చంద్ర పి.సత్యనారాయణరావు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్రనాయక్ ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్ నాయక్, సైదానాయక్ లు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో ఘనంగా బోనాల మహోత్సవాలు..

## స్టాలిన్ నగర్ ఎల్లమ్మ , పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్..



**మియాపూర్ అక్షిత ప్రతినిధి:** ఆదివారం రోజు బోనాల పండుగ సందర్భంగా మియాపూర్ స్టాలిన్ నగర్‌లోని ఎల్లమ్మ పోచమ్మ దేవాలయకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టి పి సి సి జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ మియాపూర్ స్టాలిన్ నగర్‌లో నిర్వహించిన బోనాల మహోత్సవానికి టెంపుల్ కమిటీ, అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్ గౌడ్, శంకర్ గౌడ్, నవీన్, పవన్ ఆహ్వానం మేరకు హాజరై నారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ప్రార్థించారు. జగదీశ్వర్ గౌడ్ ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో నల్ల సంజీవరెడ్డి, వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివరావు, దోర్నాల రవి కుమార్, యాకన్న , తాండ్ర రామచందర్ గౌడ్, సాయి గౌడ్, దస్తప్ప, రమేష్, ప్రసాద్, రామయ్య, కవిత , ఆంజనేయులు గౌడ్, ప్రదీప్, ప్రసాద్, మోహన్, రాజు, మాధవ, హన్మంతరావు, కృష్ణ గౌడ్ , చాకలి రాజు, మధు, చంద్ర మోహన్ రెడ్డి, లింగప్ప , లచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో మహాధర్నా






**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** సిరిసిల్లలో కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా సీఐటీయూ ఆధ్వర్యంలో జైల్‌భరో ర్యాలీ, మహాధర్నా నిర్వహించారు. కార్మిక చట్టాలను పరిరక్షించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

కార్మికులకు నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.

అదేవిధంగా రైతుల పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, విద్యుత్ రంగ ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని కోరారు. వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 200 రోజుల పని కల్పించడంతో పాటు రోజుకు 600 రూపాయల కూలీ చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ చట్టం-2025ను వెంటనేఉపసంహరించుకోవాలని కోరారు.

జైల్‌భరో కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున నినాదాలు, ఆందోళనలు చేపట్టారు. మహాధర్నాలో సీఐటీయూ నాయకులతో పాటు కార్మికులు, ఆశా వర్కర్లు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మికులు, రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, తమ డిమాండ్లను అమలు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.


ఈ కార్యక్రమంలో ముసం రమేష్ కోడం రమణ అన్నల్దాస్ గణేష్ ఎల్లారెడ్డి రాజశేఖర్ రమ లక్ష్మి ఖలీమ్. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్లపహాడ్ గ్రామంలో.. వీరనాగమ్మ దేవత మండల పూజా కార్యక్రమంలో పాల్గొన్న

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

## రూ.1,80,000/- (ఒక లక్ష ఎనభై వేలతో) ఆలయ అభివృద్ధికి సహకారం

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** మాడుగుల మండలం,దొడ్లపహాడ్ గ్రామంలో నూతనంగా విగ్రహ ప్రతిష్టాపన పూర్తి చేసుకున్న వీరనాగమ్మ దేవత ఆలయంలో 41 రోజుల పూజా కార్యక్రమం పూర్తయిన సందర్భంగా ఘనంగా నిర్వహించిన మండల పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని,అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది,గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తున్న వీరనాగమ్మ దేవత ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా





రూ.1,80,000/- (ఒక లక్ష ఎనభై వేల రూపాయలతో) పెయింటింగ్ పనులు పూర్తి చేయడం జరిగింది,ఈ సందర్భంగా మాట్లాడుతూ..

గ్రామాల్లో ఆలయాలు ప్రజల విశ్వాసాలు, సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని,గ్రామాల్లో ఆలయాల అభివృద్ధి కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మాత్రమే కాకుండా,గ్రామ ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు,నాగమ్మ దేవత ఆలయంలో నిర్వహించిన మండల పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా ఉందని, దొడ్లపహాడ్ గ్రామ ప్రజలకు నాగమ్మ దేవత అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు,గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు,

భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొని రాఘవేందర్ రెడ్డి కి స్వాగతం పలికారు,ఆలయ అభివృద్ధికి రూ.1.80 లక్షలతో పెయింటింగ్ పనులు పూర్తి చేసి సహకారం అందించినందుకు గ్రామస్థులు,ఆలయ నిర్వాహకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడూ అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్ లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మట్ట నాగయ్య మట్ట యాదయ్య, అర్జున్, మల్లేష్, శ్రీను. మల్లేష్, శంకర్, రాజు, నాగరాజు, వెంకటేష్,నాగరాజు,సురేష్,సత్తయ్య,యాదగిరి,నాగేష్ లతో పాటు గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 8వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన చైర్పర్సన్



చేర్యాల అక్షిత ప్రతినిధి: చేర్యాల మున్సిపల్ పట్టణంలోని 8వ వార్డులో సోమవారం చేర్యాల నుండి గుంటూరు పల్లిబి వేచరేణి గ్రామానికి పోవుటకు మున్సిపల్ వైస్ చైర్మన్ ముత్యాల అరుణ బాల్ నర్సయ్య సీసీ రోడ్డు పనులను ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్, 8వ వార్డు కౌన్సిలర్ భునాద్రి సురేష్, నిమ్మ సుప్రజ, సదానందం, పోతుగంటి ప్రసాద్, వెలుగల దుర్గయ్య, బబ్లు, కో ఆప్షన్ సభ్యులు బిరెడ్డి మేరీలమ్మ ఇన్నారెడ్డి, మరియు మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్ మరియు స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

### రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్




చౌటుప్పల్ /అక్షిత న్యూస్ : క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని చౌటుప్పల సిఐటియు,రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం,ఆధ్వర్యంలో జైల్ భరో కార్యక్రమంను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ విచ్చేసి మాట్లాడుతూ..కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూల, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తుందన్నారు. లేబర్ కోడుల అమలుకు ఫైనల్ రూల్స్ ను నోటిఫై చేసిందని అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు, విత్తన చట్టానికి సవరణలు, రోజువారి పని దినాన్ని ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని అన్నారు. సామాజిక భద్రత కోడ్, వృత్తి సంబంధిత రక్షణ, ఆరోగ్య, పని పరిస్థితుల కోడులతో భవన నిర్మాణం, హమాలీలు, ట్రాన్స్ పోర్ట్,బీడీ తదితర అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలు అయితే తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులు, కార్మిక వర్గం కోల్పోయి,4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకునే వరకు పోరాడుదాం అని తెలిపారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొట్టినటువంటి సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న టువంటి సమస్యలపై నేడు దేశవ్యాప్తంగా జైల్ భరో కార్యక్రమం భాగంగా చౌటుప్పల్లో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ధర్నాను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, కార్మిక సంఘాల నాయకులు చీక అలివేలు, గోశిక కరుణాకర్, చీర్క సంజీవరెడ్డి, ఆదిమూల నందీశ్వర్, చీమ కళ్ళ శ్రీరాములు, జొన్న కంటి దేవయ్య, చింతల సుదర్శన్, ఆకుల ధర్మయ్య, బాతురాజు దశరథ, యాట బాలరాజు, కొంతం శ్రీనివాస్ రెడ్డి, చెరుకు లక్ష్మమ్మ, జక్కిడి అంజిరెడ్డి, యాట వెంకటేశం, తూర్పునూరు మల్లేశా, కొండ శ్రీశైలం, మీసాల శ్రీను, యాదయ్య, మల్లమ్మ, జ్యోతి, నరసింహ, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, మాంద్ర కోటయ్య, పాల్గొన్నారు.

# పెద్ది లేని లోటు పూడ్చలేనిది

### పెద్ది విగ్రహ ఏర్పాటు గద్దె కూల్చివేత దుర్మార్గం

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్

కాజిపేట్, అక్షిత ప్రతినిధి: కాజీపేట చౌరస్తాలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు, ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి యాదిలో కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించారు

మొదట పెద్ది చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ నిస్వార్థమైన గొప్ప






తెలంగాణ ఉద్యమకారుడు, గొప్ప నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని కొనియాడారు. ఇదే కాజీపేట కేంద్రంగా ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, బంద్లు, వంటా వార్పులు రాస్తారోకోలు, రైల్ రోకోలు చేశామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఇద్దరం కలిసి పోరాడిన సందర్భాలు అనేకం అనీ గుర్తు చేశారు. స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన గద్దె గుల్చివేత కూల్చివేత దుర్మార్గం అనీ అన్నారు. ఒక ఉద్యమకారుడు, నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసిన మాజీ ప్రజాప్రతినిధి విగ్రహ ఏర్పాటును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటు అనీ వెంటనే ప్రభుత్వమే పెద్ది విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి అనీ డిమాండ్ చేశారు.

## కార్మిక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

### ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు అందె అశోక్



చేర్యాల అక్షిత ప్రతినిధి: కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ఏఐటీయూసీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అందే అశోక్ పిలుపునిచ్చారు. కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త పిలుపు మేరకు సోమవారం చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో జైల్ భరో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను పాల్పడుతుందని మోడీ ప్రభుత్వం విధానాలపై మండిపడ్డారు. కార్మికులు పోరాడి త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులకు నష్టం కలిగించే విధంగా 8 గంటల పనిని 12 గంటల వరకు పెంచుకునేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిస్తూ ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీజీ రాంజీ పథకం తీసుకొచ్చి ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచారన్నారు. అందుకని ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నందున వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, నంగి కనకయ్య, గూడెపు సుదర్శన్, ఆత్కూరి కనకయ్య, బియ్య కిష్టయ్య, బీర్ల వెంకటయ్య, కల్యా కళావతి,తుమ్మ శాలమ్మ, తుమ్మ ఈస్తారి, తుమ్మ మీనయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకునే వరకు పోరాటం కొనసాగిస్తాం

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు




కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: ఆగస్టు 10న జైలుభరో కార్యక్రమం సందర్భంగా సిఐటియు,రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కల్వకుర్తి మండల కేంద్రంలో శివాజీ చౌక్ నుంచి మహబూబ్నగర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. మోడీ ప్రజావ్యతిరేక విధానాలకు నినాదాలు భారీ ఎత్తున చేయడం జరిగింది. అనంతరం మహబూబ్నగర్ చౌరస్తాలో భారీ ఎత్తున రాస్తారోక చేయడం జరిగింది. అరగంటపాటు ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికుల హక్కులని కాలరాయడానికి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి అలాగే విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతంగా అమలు చేయాలి. నూతన విద్యుత్ సవరణ బిల్లును ఉపహరించుకోవాలి మరియు రైతులకు నష్టం కలిగించే అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి స్వామినాథన్ సిఫార్సును అమలు చేసి రైతులకు గిట్టుబాటు ధరలు అందించాలి అని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిఐటియు జిల్లా నాయకులు శివరాం, బాలయ్య భవన నిర్మాణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింత ఆంజనేయులు, ఉపాధ్యక్షులు చిలుక బాలిరెడ్డి,జిల్లా నాయకులు మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి బాలస్వామి,సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు శోభావతి,మహేష్,రాజు,స్వప్న, అలివేలు,తో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు జిల్లా స్టడీ సర్కిల్ కన్వీనర్ ఏపీ మల్లయ్య,బ్రహ్మం,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వెంకటయ్య,జగన్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.